ఐడియల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి న్యాక్ ఎ-ప్లస్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

జెఎన్‌టియుకె అనుబంధ విద్యా సంస్థ కాకినాడలో విద్యుత్ నగర్‌లోని ఐడియల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలను న్యాక్ బందం సందర్శించింది. ఈ బందానికి చైర్ పర్సన్ వీరేందర్ సహాని, వైస్ ఛాన్సలర్, శాంతీ లాగోవాల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, పంజాబ్. మెంబర్ సెక్రటరీ డాక్టర్ మహేష్ చంద్ర, రేవా యూనివర్సిటీ నుంచి సుమన్, అమాత్యా యూని వర్సిటీ నుంచి సి.యస్.బి.టి, దేవి తదితర బృందం కళాశాలలో అన్ని విభాగాలు, క్రీడామైదానం, ల్యాబ్‌లు, తదితర అంశాలు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, పూర్వ విద్యార్థులు, విద్యార్థుల తల్లి దండ్రులను, విద్యార్థులతోను విషయాలు, సౌకర్యాలపై పరిశీలించారు. ఐడియల్ కళాశాల విద్యార్థులకు కల్పించిన సదు పాయాలను బట్టి ర్యాంకులను ఇచ్చే న్యాక్ ఎ-ప్లస్ గ్రేడ్‌తో గుర్తింపు నిచ్చినట్టు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ పి. చిరంజీవిని కుమారి తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు శేషబాబ్జి

ఏప్రిల్ 5న చలో ఢిల్లీ

- సిఐటియు వర్కింగ్ కమిటీ పిలుపు

ప్రజాశక్తి - కాకినాడ

సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సమావేశం శనివారం సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి అధ్యక్షతన జరిగింది. కనీస వేతనం ప్రతీ కార్మికునికి రూ.26 వేలు చెల్లించాలని, అందరికీ కనీస పెన్షన్ రూ.10 వేలు చెల్లించాలని, రైతాంగ పంటలకు మద్దతు ధర చట్టం చేయాలని, పేద, మధ్యతరగతి రైతు, వ్యవసాయ కార్మికుల అప్పులను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుని పునరుద్ధరించాలని, 4 లేబర్ కోడ్లు, విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని, అందరికీ ఉపాధి గ్యారెంటీ చేసి, ఉపాధి హామీ పథకంలో 200 రోజులకు పని దినాలు పెంచాలని, రోజు వేతనం 600 చెల్లించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, నిత్యవసర సరుకులు ధరల పెరుగుదలను అరి కట్టాలని, ఆహారా మరియు నిత్యవసర సరుకులపై జిఎస్టిని తొలగించాలని, పెట్రోల్, డీజిల్, గ్యాస్ పై ఎక్సైజ్ పన్నును తగ్గించాలని, బలహీన వర్గాలు అణిచివేతను నిలిపివేసి సామాజిక భద్రత కల్పించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థలు అందరికీ అందుబాటులో తీసుకొచ్చి 14 రకాల నిత్యవసర సరుకులను అందించాలని, కార్పొరేట్లపై ఆదాయపు పన్నును పెంచి సంపద పన్ను ప్రవేశపెట్టాలని కోరుతూ ఏప్రిల్ నెలలో రైతు సంఘం, కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వేలాది మంది తరలి వెళ్లడం ద్వారా ఛలో ఢిల్లీ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జాతీయ ఉపాధ్యక్షురాలు జి బేబిరాణి, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల కుటుంబాలు పేదరికంలోకి నెట్టబడ్డాయని, రైతుల ఆత్మహత్యలు భారీగా పెరిగాయని, దినసరి కూలీలు సైతం ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు నేషనల్ క్రైమ్ బ్యూరో రికార్డ్స్ తెలియజేస్తున్నాయని, ఇదే సమయంలో కార్పొరేట్లు, బడా పారిశ్రామికవేత్తల ఆస్తులు వేలరెట్లు పెరుగడానికి మోడీ ప్రభుత్వ విధానాలే కారణమన్నారు. నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరుగుతున్న తరుణంలో మోడీ ప్రభుత్వం జాతీయ కనీస వేతనం రోజుకు 176 రూపాయలు చొప్పున నెలకు 4576 నిర్ణయించడంతో వ్యవసాయ కార్మికుల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. 2014 నుండి మహిళలపై అత్యాచారాలు మునుపెన్నడూ లేనివిధంగా పెరిగాయని, దళితులు, మైనారిటీలపై అకారణంగా దాడులు చేస్తూ హత్యలు చేస్తున్నారని, దోషులను పూలదండలు వేసి సన్మానించిన ఘనత బిజెపి నాయకులకే దక్కుతుందని విమర్శించారు. కావున కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు ఉమ్మడిగా పోరాడేటువంటి రోజులు వచ్చాయని, ఏప్రిల్ 5వ తారీఖున దీనికి ప్రారంభం మాత్రమేనని తెలియజేశారు. సమావేశంలో సిఐటియు జిల్లా కోశాధికారి మలకా రమణ, సహాయ కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, మధ్యాహ్న భోజన పథక కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల ఈశ్వరి, అంగన్వాడీ సంఘం జిల్లా కోశాధికారి రమణమ్మ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నిట్ల శ్రీను, రొంగల ఈశ్వరరావు, బేవరేజ్ హమాలి సంఘం నాయకుడు విప్పర్తి కొండలరావు, గ్రామ రెవెన్యూ సహాయకులు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సురేష్ ఇజ్రాయెల్, బాబుజి, ఏపిఎంఎస్ఆర్ యు రాష్ట్ర కార్యదర్శి చివుకుల వెంకటరావు, వర్కింగ్ కమిటీ సభ్యులు షేక్ పద్మ, నక్కెళ్ల శ్రీను, సత్యనా రాయణ, కామేశ్వరి, నందీశ్వరుడు, జీవా తదితరులు పాల్గొన్నారు.

బాలల సాంస్కృతిక కార్యక్రమాలు...

పోటీ పరీక్షల్లో పాల్గొన్న బాలలు

పతాకావిష్కరణ కార్యక్రమంలో ఎంఎల్‌సి సాబ్జి

బాలల అభిరుచులకు ప్రాధాన్యత

- గోదావరి బాలోత్సవం సభలో వక్తల పిలుపు

- అట్టహాసంగా గోదావరి బాలోత్సవం ప్రారంభం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం ప్రతినిధి

బాలలు సమాజ సంపద. సమాజం యొక్క ఆస్తి. ఆ ఆస్తి సమాజభివద్ధికి దోహదపడేలా వినియోగిద్దాం. బాలల ఆసక్తి.. అభిరుచులకు ప్రాధాన్యత ఇద్దాం. వారిలో దాగిఉన్న సజనాత్మకతను వెలికితీద్దాం. వారిలో దాగివున్న ప్రతిభను సమాజానికి చాటుదాం' అని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. చారిత్రక, సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరం నగరంలో రెండు రోజులపాటు జరుగుతున్న 'గోదావరి బాలోత్సవం' మొదటి పిల్లల పండుగ శనివారం బాలల ఆటలు.. పాటలు..నత్యాలు, కేరింతల మధ్య ఎంతో అట్టహాసంగా ప్రారంభం అయ్యింది. గోదావరి బాలోత్సవం ప్రారంభ సూచికగా జాతీయ పతాకాన్ని ఎంఎల్‌సి షేక్ సాబ్జి ఆవిష్కరించారు. గోదావరి బాలోత్సవం పతాకాన్ని చిన్నారుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం సీనియర్ జర్నలిస్టు వివిఎస్ కష్ణకుమార్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఎల్‌సి షేక్ సాబ్జి మాట్లాడుతూ గోదావరి బాలోత్సవం ద్వారా సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరం మొదటి పిల్లల పండుగను నిర్వహించుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. బాలలు సమాజ సంపద అని, ఆ ఆస్తి సమాజ ప్రయోజనాలకు ఉపయోగపడాల్సి ఉందన్నారు. బాలల రూపంలో ఉన్న మానవవనరులను భవిష్యత్ సమాజానికి సద్వినియోగం చేసేలా ఇప్పటి నుంచే వారిలో ఆలోచన శక్తిని పెంపుదల చేసేందుకు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత సమాజం సెల్‌ఫోన్ ప్రపంచంలో బాల్యం శిథిలమైపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బాలల్లో ఉన్న ఆలోచనా శక్తిని, వారిలో దాగివున్న సజనాత్మకతను, వారికున్న ఆసక్తిని, అభిరుచులను పెంపొందించే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా బాలోత్సవాలను నిర్వహిస్తున్నామని, కొత్తగూడెంలో నిర్వహించిన బాలోత్సవం స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. సమాజ ప్రయోజనాల కోసం ముఖ్యంగా కుల, మత, ప్రాంతాలకు అతీతంగా అందరికీ విద్యను అందించాలన్నా లక్ష్యంతో యావదాస్తిని సమాజానానికి ధారాదత్తం చేసిన కందుకూరి వీరేశలింగం, రాజ్యలక్ష్మిలకు చెందిన ఎస్‌కెవిటి కళాశాలలో బాలోత్సవాన్ని నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు. సమాజ ప్రయోజనాల కోసం పాటుపడటం పక్కకుపోయి, సమాజం నుంచి ఎంత సంపాదించాలనే రోజుల్లో ఉన్న సమాజంలో బతుకుతున్నామని, ఇటువంటి సమాజం మార్పు చెందాలంటే చిన్ననాటి నుంచే బాలల్లో సమాజహితం కోసం ఆలోచించేలా శిక్షణ అవసరమని, అందుకు బాలోత్సవాలు దోహదం చేస్తాయన్నారు. బాలలు నిత్యం ఆడాలి.. పాడాలి. గెంతాలి.. అని ఆలోచిస్తారని, అయితే నేటి విద్యావ్యవస్థ విద్యార్థులను ఏవో భ్రమలవైపు, భ్రాంతిలోకి తీసుకెళుతోందనిఅమరావతి బాలోత్సవం నిర్వాహకులు మురళీకష్ణ అన్నారు. విద్యార్థుల ఆసక్తిని తెలుసుకుని ప్రోత్సహించేలా తల్లిదండ్రులతోపాటు, ఉపాధ్యాయులు ప్రత్యేక దష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. దారి తప్పిన విద్యావ్యవస్థను సన్మార్గంలో పెట్టేందుకు అవసరమైన రీతిలో చైతన్యం తీసుకొచ్చేందుకు దోహదం చేసేలా బాలోత్సవాల నిర్వాహణ జరుగుతుందన్నారు. బాలోత్సవ ఉద్యమం మహోద్యమంగా ముందుకు సాగాలని, అందుకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సిసిపి ఎండి పంతం కొండలరావు మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఒక్కటే కాదని, అన్ని అంశాలపైనా అవగాహన అవసరమన్నారు. కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థలు కేవలం ర్యాంకులపైనే దష్టి సారిస్తున్నాయని, అలాకాక విద్యార్థుల్లో ఉన్న సజనాత్మకతను వెలికితీసేందుకు అవసరమైన కార్యక్రమాలను నిర్వహించాలని, ప్రతి మూడు నెలలకోసారి బాలోత్సవాలను నిర్వహించేలా ప్రభుత్వాన్ని ఒప్పించేలా ఎంఎల్‌సి దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎ రాజబాబు, ఎస్ఎస్ఆర్ జగన్నాథరావు, ఆలపాటి నాగేశ్వరరావు, డాక్టర్ తలారి వాసు, డాక్టర్ చైతన్య శేఖర్, పి.తులసి, తాడూరి శ్రీనివాస్, సూర్యనారాయణ, జివిఎల్ నరసింహరావు, ఖాదర్‌ఖాన్, సూర్యనారాయణ, గౌరి, శ్రీనివాస్, పెరుమాళ్ల రఘునాథ్ పాల్గొన్నారు.

బాలోత్సవ్‌లో చిన్నారుల సందడి

గోదావరి బాలోత్సవానికి శ్రీ కందుకూరి వీరేశలింగం డిగ్రీ కళాశాల ఆనంద గార్డెన్స్ వేదికగా మారింది. జిల్లా వ్యాప్తంగా సుమారు 4000 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అకడమిక్-కల్చరల్ రెండు విభాగాలుగా కార్యక్రమాలు జరిగాయి. బాలోత్సవ్ నిర్వహణకు ఐదు వేదికలు ఏర్పాటు చేశారు. ప్రజానాట్యమండలి వ్యవస్థాపకులు గరికపాటి రాజారావు వేదికపై జానపద నృత్యాల పోటీలు జరిగాయి. చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు ఆద్యంతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రముఖ నటులు ఎస్‌వి.రంగారావు వేదికపై ఫ్యాన్సీ డ్రస్ విచిత్ర వేషధారణ పోటీలు జరిగాయి. ప్రముఖ గాయకులు ఎస్‌పి బాలు- వాణి జయరాం వేదికపై జానపద పాటలు, అభ్యుదయ దేశభక్తి గేయాలను చిన్నారులు ఆలపించి అలరించారు. దర్శక రత్న కె.విశ్వనాద్ పేరుతో ఏర్పాటు చేసిన మరో వేదికపై క్లాసికల్ డ్యాన్స్ పోటీలు జరిగాయి. ప్రజా కళల దర్శకుడు పిజె రామనాథం వేదికపై లఘునాటిక, ఏకపాత్రాభినయం పోటీలు చిన్నారుల ప్రతిభకు దర్పణం పట్టాయి. ప్రారంభ సభ అనంతరం పోటీలు ప్రారంభం అయ్యాయి. అకడమిక్ విభాగంలో చిత్రలేఖనం, స్పాట్ డ్రాయింగ్, కథా రచన, వ్యాసరచన తెలుగు, ఇంగ్లీషు,వ్యక్తృత్వం తెలుగు, ఇంగ్లీషు, మ్యాప్ పాయింటింగ్, బెస్ట్ ఫ్రం వేస్ట్, పోటీలు జరిగాయి.

నేడు బహుమతుల ప్రదానం, ముగింపు సభ

పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు నేడు బహుమతుల ప్రదానోత్సవం జరగనుంది. ఈ కార్యక్రమానికి ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు, పలువురు ప్రముఖులు హాజరు కానున్నారు. తొలుత అకడమిక్ విభాగంలో క్విజ్, పద్యం-భావం, కార్టూన్‌లు గీయడం, వ్యక్తృత్వం తెలుగు, ఇంగ్లీషు, కథలు చెప్పటం, తెలుగులో మాట్లాడటం, మెమరీ టెస్ట్, మట్టితో బొమ్మలు చేయడం వంటి పోటీలు జరగనున్నాయి. కల్చరల్ విభాగంలో జానపద నృత్యం, దేశభక్తి, అభ్యుదయ గీతాలాపన, క్లాసికల్ డ్యాన్స్, ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్, విచిత్ర వేషధారణ, లఘునాటిక, కోలాటం, ఏకపాత్రాభినయం, జానపద గీతాలాపన పోటీలు నిర్వహించారు. అనంతరం క్విజ్, స్పెల్ బి ఇంగ్లీషు, స్పెల్ బి ఇంగ్లీషు, మట్టితో బొమ్మలు వంటి పోటీలు నిర్వహించారు.

అన్నవరం దేవస్థానం ఉద్యోగి సస్పెన్షన్

ప్రజాశక్తి - అన్నవరం

రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాలతోనే అన్నవరం దేవస్థానంలో ఒక ఉద్యోగిపై సస్పెన్షన్ వేటు పడింది. ఇందుకు సంబంధించి..... ఆలయాలో యాత్రికుల ఆధ్యాత్మిక సేవా టిక్కెట్ల అమ్మకాల కు ఇటీవల ఆన్‌లైన్ విధానం ప్రవేశ పెట్టారు. ఇందుకు నైన్ అండ్ నైన్ సాఫ్ట్వేర్ ప్రైవేట్ సంస్థకు అప్పగించారు. అయితే ఈ విధానం అమలులో సాంకేతిక లోపమో, లేదా అధికారులు పర్యవేక్షణా లోపమో తెలీదు కానీ కొన్ని రోజుల కిందట వ్రతాల టిక్కెట్లు అందించే కౌంటర్ వద్ద ఒకే నెంబర్‌తో రెండు మూడు టిక్కెట్లు కొనుగోలు చేసిన యాత్రికులకు అందాయి. ఈ విషయం బయ టకు రావడంతో అధికారులు ఏదో చిన్న దిద్దు బాటు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా సంఘటన జరిగిన రోజున సంబంధిత ఉద్యోగి టి.అనిల్‌ను వేరే విభా గానికి బదిలీ చేసి చేతులు దులుపేసు కున్నారని ఆరోపణలు రావడం, దేవస్థానంలో అంత పెద్ద తప్పిదం జరిగితే అధికారులు చేపట్టిన తూతూ మంత్రపు చర్యలపై కొన్ని కథనాలు కూడా వచ్చాయి. దీనిపై జిల్లా డి.సి స్థాయి అధికారి ఒకరు లోతుగా పునర్విచారణ చేసి సాంకేతిక లోపం కాదు, సిబ్బంది చేతి వాటం ఉందని కమిషనర్‌కు నివేదిక ఇవ్వడంతో కమిషనర్ ఆదేశాలతో చిరుద్యోగి అనిల్‌ను సస్పెండ్ చేశారు. అయితే ఈ సంఘటనల్లో లోపాలు బయల్పడిన సంబం ధిత విభాగంలో ఈ చిరుద్యోగి పైన ఇంకా నలుగురు అధికారులు బాధ్యులు ఉన్నా, తన పైనే చర్యలు చేపట్టడం ఎంత వరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు.

ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న కమిషనర్ నాగనరసింహారావు

ఉగాది నాటికి గృహ ప్రవేశాలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

వివిధ దశల్లో ఉన్న ఇళ్లన్నీ ఉగాది నాటికి పూర్తి చేసుకుని గృహప్రవేశాలు జరిగేలా ఆయా శాఖల అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని సూచిం చారు. నవరత్నాలు, పేదలందరికీ ఇళ్లు పథకంలో కొమరగిరి లే అవుట్‌లో ఇళ్ల నిర్మాణం మరింత వేగవంతం చేయాలని కాకినాడ నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జ్ కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన కార్పొరేషన్, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా, హౌసింగ్ అధికారులతో కలిసి ఆయన కొమరగిరి లేఅవుట్‌ను సందర్శించారు. అక్కడ ఇళ్ల నిర్మాణ ప్రగతిని సమీక్షించారు. లేఅవుట్‌లో ఏర్పాటు చేసిన ఇటుకల పరిశ్రమను సందర్శించారు. గృహ నిర్మాణసామగ్రి నాణ్యతను నిర్ధారించే యంత్రపరికరాలు, సామగ్రి నాణ్యతను పరీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొమరగిరి లేఅవుట్‌లో 13,566 మందికి ఇళ్ళ పట్టాలు మంజూరు కాగా, 8,600 మంది ఇంటి నిర్మాణం కోసం అగ్రిమెంట్ చేసుకున్నారన్నారు. వీటిలో ఇప్పటికే 3,128 ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. లే అవుట్‌లో సకల మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా 16 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు అవుతుందన్నారు. మూడు నెలల వ్యవధిలో విద్యుత్ సబ్‌స్టేషన్ పూర్తి చేసేందుకు, ఇక్కడ లేఅవుట్‌లో ప్రతీ వీధికి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. 170 ట్రాన్స్‌ఫార్మర్లు సిద్ధం చేశామన్నారు. 1000 విద్యుత్ స్తంభాలు వేయాల్సి ఉండగా ఇప్పటి 750 వేశామన్నారు. ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న ప్రతీ ఒక్కరికి వెనువెంటనే మంచినీటి కనెక్షన్, విద్యుత్ కనెక్షన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్వోప్లాంట్ నిర్మాణానికి కూడా చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ చెప్పారు. ఇక్కడ ఇళ్లు కట్టుకునే లబ్ధిదారులకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు దక్కేలా కుటీర పరిశ్రమలు కూడా ఏర్పాటు కాబోతున్నా యన్నారు. అందువల్ల లబ్ధిదారులు ముందుకు వచ్చి ఇళ్ల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో గహనిర్మాణశాఖ డిఈ సత్యనారాయణరెడ్డి, టిపిఆర్ఒ మానే కష్ణమోహన్, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు, ఏఈలు, కాంట్రాక్టర్లు, పాల్గొన్నారు.

సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం పవర గ్రామంలో నిర్మాణంలో ఉన్న జగనన్న లేఔట్లలోని గృహాలను శనివారం ఎంపీడీవో డి శ్రీ లలిత పిలుపునిచ్చారుపరిశీలించారు. ఆమె హౌసింగ్ లబ్ధిదారులతో సమావేసమయ్యారు. ఈ సందర్భంగా వెలుగు అధికారుల ద్వారా 40 మంది లబ్ధిదారులకి మంజూరైన హౌసింగ్ రుణాలను లబ్ధిదా రులకు అందజేశారు. కాగా లబ్ధిదారులు అంతా సోమవారం నుండి ఇంటి పనులు ప్రారంభించుకుంటామని అధికారులకు తెలిపారు. అలాగే ఉగాది నాటికి పవర హౌసింగ్ లే అవుట్ లో నిర్మాణంలో ఉన్న 68 బిబిఎల్, 30 బి ఎల్, 8 ఆర్ సి, 6 ఆర్ ఎల్ భవనాల స్టేజ్ కన్వర్షన్ కూడా త్వరితగతిన జరపాలని లబ్ధిదారులకు చైతన్య కల్పించారు. వెలుగు ఏపిఎం, పంచాయితీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

టిడ్కో గృహాల్లో పనులను తక్షణం పూర్తి చేయాలి

ప్రజాశక్తి - సామర్లకోట

టిడ్కో గృహాలలో పెండింగ్ లో ఉన్న పనులను తక్షణం పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని వైసిపి కౌన్సిలర్లు పాగా సురేష్ కుమార్, వైసిపి నాయకులు రేడ్నం దొరబాబు డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం స్థానిక నారా అమ్మనమ్మ అపార్ట్మెంట్స్ వెనుక ఉన్న టిడ్కో గృహాలను మెప్మా అధికారులు లబ్ధిదారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 400 పైబడి వున్న టిడ్కో గృహాలలోని విలువైన ఎలక్ట్రికల్ వస్తువులతో పాటు పైప్ లైన్లకు సంబంధించిన వస్తువులను దొంగలించడం జరిగిందని అలాగే పెండింగ్లో ఉన్న పనులను తక్షణం పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులకు వారు తెలియజేశారు. ఇప్పటికే లోన్లు లబ్ధిదారుల అకౌంట్లో నుంచి కట్ అవ్వడం జరుగుతుందని దీనితో వారు కౌన్సిలర్లు ఎలా వద్దకు వచ్చి నిలదీస్తున్నారని అన్నారు. తక్షణం దీనిపైన గనక స్పందించకుంటే మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని అధికారులను హెచ్చరించారు. ప్రస్తుతం సెక్యూరిటీ నిర్వహిస్తున్న వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు అయితే చుట్టుపక్కల ప్రాంతం మొత్తం ఓపెన్ గా ఉండడంతో వస్తువులు మాయమవుతున్నట్లు వారు తెలిపారు. గృహాలకు కనీసం మంచినీటి సౌకర్యం కూడా లేదని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు కూడా చోరీకి గురైనట్లు లబ్ధిదారులు తెలుపుతున్నారు. సుమారు 200 మంది గృహాలలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు మెప్మా అధికారులు తెలియజేశారు. అయితే ఉన్నత అధికారులు స్పందించి తక్షణం గహాలలో మౌలిక సదుపాలైన తాగునీరు విద్యుత్ పనులను పూర్తిచేస్తే గృహంలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దొరబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతంలోనే నివాసాలు నేటికీ ఇవ్వలేకపోయారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బ్యాంకాక్ నుండి మాత్రం ఎప్పటికీ ఈ ఎంఎల్ కట్ అవుతున్నాయని ఒకపక్క ఇంటి హద్దులు కట్టలేక ఇబ్బందులకు గురవుతున్నామంటూ లబ్ధిదారులు వాపోతున్నారు.

సిఐటియు ఆధ్వర్యంలో రుంగ్త గేటు ముందు ధర్నా చేస్తున్న కార్మికులు

రుంగ్త కార్మికుల ధర్నా

- సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

- సిఐటియు మద్దతు

ప్రజాశక్తి - యానాం

యానాం నియోజకవర్గ పరిధిలో అడవి పొలం గ్రామంలోని లో ఉన్న రుంగ్త ఇరిగేషన్ లిమిటెడ్‌లో పనిచేస్తున్న కార్మికులు విధులకు వెళ్లే ముందు గేటు వద్ద ధర్నా నిర్వహించారు. తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో రుంగ్త ఇరిగేషన్ లిమిటెడ్ కార్మికులు శనివారం పరిశ్రమ గేటు వద్ద ధర్నా నిర్వహించారు. కార్మికులకు మద్దతుగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి దుర్గాప్రసాద్ హాజరయి మాట్లాడుతూ మూడుసార్లు రుంగ్త యాజమాన్యం వారికి కార్మిక సమస్యలు విన్నవించుకున్నప్పటికీ పరిష్కారం చూపలేదన్నారు. అందుకుగాను ఈ నెల 15వ తేదీన సమ్మె నోటీస్ కూడా అందజేశారన్నారు. సమ్మె నోటీసు ఇచ్చి 11 రోజులు కావస్తున్నప్పటికీ యాజ మాన్యం స్పందించక పోవడంతో వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని కార్మికులు తీర్మానించారన్నారు. ఎక్కడైతే కార్మికులు తమ సమస్యల మీద పోరాడుతారో వారికి సిఐటియు అండగా ఉంటుందన్నారు. యాజమాన్యం స్పందించి కార్మిక సంఘం నాయకులతో జాయింట్ మీటింగ్‌లో చర్చించి సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే కార్మికులందరూ సమ్మెకు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. కార్యక్రమంలో చింత సూర్యనారాయణ, ఎన్ రాజబాబు, కె.సుబ్బరాజు, టి.మధుబాబు, పి.మణికంఠ, పి.శ్రీను, సతీష్ కుమార్, బి.ఆదినారాయణ, ఎస్ మనోజ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

పాదయాత్రకు అనుమతి ఇస్తామయా..
కాకిపోతే ఈ షరతులన్నింటికీ
అనుమతిస్తేనే..!!

టిడిపి రాష్ట్ర కార్యదర్శులుగా బొడ్డు, మీసాల రాజు

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

పెద్దాపురం మాజీ ఎంఎల్‌ఎ కీ.శే. బొడ్డు భాస్కర రామారావు తనయుడు టిడిపి నేత బొడ్డు వెంకటరమణ చౌదరి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శిగా శనివారం నియమితులయ్యారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చం నాయుడు ఉత్తర్వులను విడుదల చేశారు. ఈ సందర్భంగా అనపర్తి మాజీ ఎమ్మెల్యే టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లబెల్లి రామకష్ణారెడ్డితో కలిసి బొడ్డు వెంకటరమణ చౌదరి టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

చంద్రబాబుతో బొడ్డు వెంకట రమణ చౌదరి

ఏలేశ్వరం : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఏలేశ్వరం కు చెందిన వాత్సవాయి సూర్యనారాయణ రాజు (మీసాల రాజు) నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ఆయనకు ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ అధినాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు మీసాల రాజు నియామకంపై ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరుపుల రాజా, రంపచోడవరం నియోజకవర్గ ఇన్చార్జ్ వంతల రాజేశ్వరి, కాకినాడ పార్లమెంటరీ సమన్వయకర్త పైలా సుభాష్ చంద్రబోస్, నాయకులు కొమ్ముల కన్నబాబు, సూతి బూరయ్య, బస ప్రసాద్, బద్ది రామారావు, సతివాడ రాజేష్ లు అభినందనలు తెలిపారు

మీసాల రాజు

ఆక్వా గ్రామసభల నిర్వహణలో అధికారులు విఫలం

ప్రజాశక్తి - కాజులూరు

ఆక్వా గ్రామ సభల నిర్వహణలో అధికారులు విఫలమయ్యారని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్ష కార్యదర్శులు టేకుమూడి ఈశ్వరరావు , కె. శ్రీనివాస్ అన్నారు. శనివారం కాజులూరు మండలంలో కోలంక పల్లిపాలెం శిల జగన్నాధగిరి బంధనపూడి తదితర గ్రామాలలో ఆక్వా గ్రామసభలు జరిపారని ఈ గ్రామ సభలలో ఎక్కడా కూడా సరిహద్దు రైతులు గాని ఆ గ్రామ ప్రజలు కానీ లేరని కనీసం చెరువులు రెగ్యులైజేషన్ చేసుకోవాడానికి దరఖాస్తులు పెట్టుకున్న ఆక్వా రైతులు పూర్తిగా హాజరు కాలేదన్నారు. దీనిని బట్టి చూస్తే ఫిషరీస్ అధికారులు కానీ విఆర్‌ఒలు కానీ సంబంధిత సరిహద్దు రైతులకు సరైనటువంటి సమాచారం సకాలంలో ఇవ్వలేదన్నారు. ఆక్వా చెరువులు తవ్వడానికి ప్రభుత్వ నిబంధనలు ఉన్నా కానీ వ్యవసాయ భూములను కూడా ఆక్వా చెరువులుగా మార్చేస్తుండటంతో నీరు కాలుష్యం అవుతుందన్నారు. ఉన్నత అధికారులు స్పందించి సరిహద్దు రైతులకు గ్రామాల్లో ముఖ్యమైన ప్రజాప్రతినిధులకు సమాచారం ఇచ్చి గ్రామసభలు జరపాలని డిమాండ్ చేశారు.

తూతూ మంత్రంగా సర్వ సభ్య సమావేశం..

ప్రజాశక్తి - యు. కొత్తపల్లి

తూతుమంత్రాంగా మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం ఎంపిడిఒ భాస్కర్ అధ్యక్షతన నిర్వహించారు. ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ అమలలో ఉన్నందున ఎటువంటి బడ్జెట్ ప్రతిపాదన ప్రవేశపెట్టలేదు. గ్రామల్లో ఎదుర్కొంటున్న సమస్యలను గ్రామ సర్పంచులు సభలో ఎంపీపీ కి వివరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కారే సుధాశ్రీనివాస్ మాట్లాడుతూ సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకునే వారికీ రుణాలు మంజూరు అయ్యో విధంగా ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిపారు. వైస్ ఎంపీపీలు చెట్టుబత్తిన సురేష్ కుమార్, మాదిరెడ్డి దొరబాబు, ఎమ్మార్వో, ప్రసాద్, గ్రామ సర్పంచ్ లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సైన్స్ క్యాలండర్ ను ఆవిష్కరిస్తున్న డిఇఒ అన్నపూర్ణ

జెవివి కృషి అభినందనీయం

ప్రజాశక్తి - కాకినాడ

శాస్త్రీయ విజ్ఞానం విద్యార్థులకు అందించటంలో జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినందనీయమని డిఇఒ కె.ఎన్.వి.ఎస్.అన్నపూర్ణ అన్నారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా శాఖ ప్రచురించిన సైన్స్ క్యాలండర్‌ను శనివారం ఆమె ఆవిష్కరించారు. కార్యక్రమంలో వేదిక జిల్లా అధ్యక్షులు కె.ఎం.ఎం.ఆర్.ప్రసాద్, కార్యదర్శి కె.శ్రీరామారావు, సమగ్రశిక్ష జిల్లా అధికారి చామంతి నాగేశ్వరరావు, వేదిక జిల్లా నాయకులు జి.వి.వి.వర్మ, బి.వి సత్యనారాయణ, కె.ఈశ్వరరావు, కృష్ణ, యు.టి.ఎఫ్.నాయకులు కె.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ఇటుక ట్రాక్టర్ బోల్తా...
ఒకరి మృతి - ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు మండలం గోవలంక ఏటిగట్టుపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇటుక ట్రాక్టర్ పంట కాలువలో బోల్తాపడగా ఒకరు మృతి చెందగా ఇద్దరికి గాయాలయ్యాయని కోరంగి ఎస్ఐ పి. శ్రీనివాస్ కుమార్ తెలిపారు. కోటిపల్లి నుంచి ఇటుక లోడుతో వస్తున్న ట్రాక్టర్ గోవలంక మలుపులో ఎదురుగా వస్తున్న కారును చూసి ఆకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో అదుపు తప్పి ఏటిగట్టు నుంచి పంట కాలువలోకి జారి పడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ ట్రక్కుపై కూర్చున్న ఐ. పోలవరం మండలానికి చెందిన తొత్తరమూడి ప్రసాద్ (42) మతిచెందగా, కోట శివారులంక గ్రామానికి చెందిన మట్ల ప్రసన్నకుమార్కు గాయాలయ్యాయి. ప్రమాదాన్ని ముందుగా గమనించి ట్రాక్టర్ ట్రక్కుపై నుంచి కిందకు దూకిన పాకెళ్ళ శ్రీనివాస్ స్వల్పగాయాలతో ప్రమాద నుంచి బయట పడ్డాడు. క్షతగాత్రులను యానాం జి.జి.హెచ్.కు తరలించారు. కోరంగి ఎస్.ఐ. పి. శ్రీనివాస్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భవనం పైనుంచి జారిపడి విద్యార్థి మృతి

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

ఉప్పాడ పంచాయతీ పరిధిలో గల కొత్తపట్నం గ్రామానికి చెందిన మైల మహేంద్ర (12) కొత్తపట్నం ప్రాథమిక పాఠశాల భవనంపై ఆడు కుంటూ ప్రమాద వశాత్తు శుక్రవారం రాత్రి మతి చెందినట్లు స్థానికులు తెలిపారు. శనివారం వారు తెలిపిన వివరాలు ప్రకారం కొత్తపట్నం గ్రామానికి చెందిన మహేంద్ర ఉప్పాడ హైస్కూల్లో ఆరోవ తరగతి చదువుతుండగా గడచిన రెండు రోజుల నుండి జ్వరం కావడంతో స్కూల్ కి వెళ్లకుండా ఇంటి వద్దనే ఉన్నాడు. అయితే సాయంత్రం ఇంటి సమీపం వద్ద ఉన్న ప్రాథమిక పాఠశాల భవనంపై కెక్కి ఆడుతుండగా ప్రమాద వశాత్తు కింద పడడంతో స్థానికులు హుటాహుటిన స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స అందిస్తుండగా మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

మైల మహేంద్ర (ఫైల్)

యువకునిపై పోక్సో కేసు

ప్రజాశక్తి - ఆలమూరు

ఒక బాలిక తనను అత్యాచారం చేసినట్లు ఒక యువకునిపై ఫిర్యాదు చేయగా శనివారం పోలీసులు పొక్సో కేసు నమోదు చేశారు. ఎస్ఐ ఎస్.శివప్రసాద్ తెలిపిన వివరాలు ప్రకారం బడుగువానిలంకకు చెందిన ఉండి శివ పెళ్లి పేరుతో నమ్మించి అత్యాచారం చేశాడని బాలిక ఫిర్యాదులో పేర్కొందన్నారు. అయితే ఇప్పుడు శివ పెళ్లి చేసుకోనని అనడంతో ఆ బాలిక ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. దీంతో సిఐ రజిని కుమార్, ఎస్ఐ శివప్రసాద్ బాలిక ఉంటున్న స్థలం వద్దకు చేరుకుని విచారణ చేపట్టారు. అలాగే ఇందుకు కారణమైన శివను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిపారు.

ఎరువులు సీజ్ చేస్తున్న దృశ్యం

51 టన్నుల ఎరువులు సీజ్

ప్రజాశక్తి - మామిడికుదురు

మామిడికుదురులో శ్రీ జయలక్ష్మి ఫెర్టిలైజర్స్ ఎరువులు షాపును శనివారం విజిలెన్స్, ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు మండల వ్యవసాయశాఖాధికారి ఆధ్వర్యంలో ఉమ్మడి తనిఖీ జరిపారు. గ్రౌండ్ స్టాక్, బుక్ స్టాక్ తేడా ఉండడం గమనించారు. యురియ, పొటాష్ ఎరువులను 51.04 టన్నుల స్టాక్ ను సీజ్ చేశారు. ఈ తనిఖీల్లో వై.సత్య కిషోర్, ఇన్స్పెక్టర్ ఆఫ్ విజిలెన్స్ పోలీసు, కె.విజయకుమార్ విజిలెన్స్ రాజమహేంద్రవరం, ఎఒ బి.మృదుల పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్సి తోట

సమన్వయంతో ప్రజలకు మెరుగైన సేవలు

ప్రజాశక్తి-మండపేట

వాలంటీర్లు, గృహసారధులు సమన్వయంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎంఎల్సి తోట త్రిమూర్తులు అన్నారు. శనివారం ద్వారపూడిలోని ఫంక్షన్ హాల్లో కేశవరం, ద్వారపూడి, జెడ్.మేడపాడు గ్రామాల్లో నూతనంగా నియమించిన గృహసారధులకు నిర్వహించిన సమావేశానికి ఎంఎల్సి తోట ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పాలనను ప్రజలకు చేరువచేసేందుకు, పథకాల అమలులో పారదర్శకతకు సిఎం జగన్ తీసుకువచ్చిన సచివాలయ, వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ప్రభుత్వ సేవలు కోసం ప్రజలు కార్యాలయాలు చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు చేరుతున్నాయన్నారు. పార్టీ రాష్ట్ర నాయకులు కర్రి పాపారాయుడు, రెడ్డి రాజుబాబు, దూలం వెంకన్నబాబు, జెడ్పిటిసి సభ్యురాలు కుడిపూడి భవాని రాంబాబు, ఎంపిపి వుండమట్ల శ్రీనివాస్ లు మాట్లాడుతూ గృహసారధులు తమ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ఆమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. కార్యక్రమంలో సర్పంచులు ఈతకోట కిన్నెర, బూరిగ ఆశీర్వాదం, ఉప సర్పంచ్ తులా శేషారావు, ఆర్బికె మండల కమిటీ ఛైర్మన్ ఆన్నందేవుల చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

గోదారి గలగలలు

ఉల్లాసంగా...ఉత్సాహంగా...

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఆధ్వర్యంలో నిర్వహించిన భారత్ రంగ్ మహోత్సవ్ ఓవైపు, గోదావరి బాలోత్సవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన చిన్నారుల పండుగ మరో వైపు పెద్దలను, పిల్లల్లోనూ ఉత్సాహాన్ని నింపాయి. ఈ రెండు కార్యక్రమాలకు తూర్పుగోదావరి జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరం వేదికైంది. జాతీయ స్థాయిలో నిర్వహించిన భారత్ రంగ్ మహోత్సవ్లో కళాకారులు విభిన్న నాటకాలు ప్రదర్శించారు. తొలిరోజు నిర్వహించిన కందోనియన్స్ అనే కన్నడ నాటకం ప్రపంచ పోకడల్ని అర్థంపట్టింది. ఓ టీస్టాల్ యజమాని మోసగాళ్లైన వీసా ఏజెంట్ ద్వారా కందోనియన్ అనే దేశంలో పడే ఇబ్బందులు ఇతివృత్తంగా నడిచిన ఈ కథాంశం అందరిని అలరించటంతో పాటు ఆలోచింపచేసింది. మరుసటి రోజు కేరళ కళాకారులు ప్రదర్శించిన నిబ్ అనే నాటికలో వివిధ జాతుల సమ్మేళనమైన దేశంలో ప్రస్తుతం ఎదురౌతున్న సమస్యలను అర్థంపట్టడంతో పాటు భారత రాజ్యాంగ విలువలను చక్కగా వివరించారు. మూడోరోజు కర్ణాటక కళాకారులు ప్రదర్శించిన శ్మశానకురుక్షేత్రం నాటకం యుద్ధం వల్ల కలిగే అనర్థాలను వివరించింది. చివరి రోజు తమిళనాడుకు చెందిన కళాకారుల ఇడాకిని కథయాదం మనుషుల వలసలు, చరిత్రపై పడిన ప్రభావాలు ఈ నాటిక ద్వారా వివరించారు. జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరంలోని ఆనం కళాక్షేత్రం ఈ నాటక ప్రదర్శనలకు వేదికగా మారి మరోసారి సాంస్కృతిక వైభవాన్ని గుర్తు చేసింది.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా బాలోత్సవ్

జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరంలో నిర్వహించిన గోదావరి బాలోత్సవ్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటుతర విద్యా సంస్థల నుంచి సుమారు 4 వేల మంది విద్యార్థులు హాజరై తమ ప్రతిభను కనబర్చారు. విజయవాడ, పలు ముఖ్య పట్టణాలలో నిర్వహించిన అనుభవాలతో నిర్వాహకులు ప్రణాళిక బద్ధంగా పోటీలను నిర్వహించారు. ఆటలు, పాటలు, కత్రిదర్శనలు, వ్యాస రచన, వార్తా రచన, ప్రత్యేక వస్త్ర ధారణ తదితర కేటగిరీల వారీగా నిర్వహించిన పోటీలలో చిన్నారులు తమ ప్రతిభను కనబర్చారు.మొత్తం మీద చిన్నారులలో సృజనాత్మకతను వెలికితీసేందుకు నిర్వాహకులు చేసిన ప్రయత్నం సఫలీకృతమైంది. నగరంలోని ప్రముఖులు, సాహితీ వేత్తలు, ఉపాధ్యాయ సంఘాలు, గోదావరి బాలోత్సవ్ నిర్వాహకులు చేసిన ఉమ్మడి కృషికి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లభించిన సహకారం వెరసి బాలల పండుగను విజయవంతం చేసిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

అదానీ అవినీతిపై 'సుప్రీం' పర్యవేక్షణలో విచారణ జరిపించాలని డిమాండ్

అదానీ అవినీతిపై సుప్రీం కోర్టు పర్యవేక్షణలో విచారణ జరిపించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఆందోళనలు విజయవతం అయ్యాయి. కేంద్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన బడ్జెట్లో సంక్షేమ రంగాలకు కోత విధించిన విషయం విధితమే. కరోనా వైరస్ విజృంభించిన కాలంలో గ్రామాల్లో ఊరటకల్పించిన 'ఉపాధి' పనులకు సైతం బడ్జెట్లో కోత విధించింది. కార్పొరేట్ రంగాలకు లక్షల కోట్లు రాయితీలు ఇచ్చింది. తాజాగా అదానీ అవినీతి బయటపడినప్పటికీ ప్రభుత్వ పెద్దలు వంత పాడటం ప్రజలను ఆలోచింపచేస్తోంది. డొల్ల కంపెనీలు సృష్టించి పాలక పక్షాల అండదండలతో లక్షల కూడబెట్టిన ఆదానీ ఆర్థిక విధ్వంసం ఫలితంగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రజలపై ప్రభావం కన్పిస్తోంది. మరో వైపు రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, విభజన హామీలు అమలు చేస్తామని హామీలు గుప్పించిన కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా మొండిచేయి చూపించింది. రాష్ట్రంలో అధికార పార్టీతో పాటు ప్రధాన ప్రతిపక్షం సైతం కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించడంలో పూర్తిగా వెనకబడింది. ఈ నేపథ్యంలో కేంద్రం చేసిన ద్రోహాన్ని ఎండగట్టి ప్రజలకు వివరించటంలో వామపక్ష పార్టీలు ముందంజలో ఉన్నాయి.

ఉద్యోగులకు ఆటవిడుపు

ఆర్ట్స్ కళాశాల మైదానం, టౌన్ హాల్ ఎదురుగా ఉన్న అసోసియేషన్ భవన్లో నిర్వహిస్తున్న ఆటల పోటీలు ఉద్యోగులకు రోజు వారీ పని ఒత్తిడి నుంచి కొంత ఊరటనిస్తున్నాయి. ఆర్ఎంపి కప్ -2023 పేరుతో ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో చేపట్టిన క్రీడాపోటీలు ఉత్సాహ భరితంగా సాగుతున్నాయి. క్రికెట్, క్యారమ్స్, చెస్, టేబుల్ టెన్నిస్, కబాడీ,కోకో, అథ్లెటిక్స్ తదితరల పోటీలలో ఉద్యోగులు చురుగ్గా పాల్గొన్నారు.

హాకీ ఫైనల్స్కు మహారాష్ట్ర, మధ్యప్రదేశ

మహారాష్ట్రా, హర్యానా జట్ల మధ్య మ్యాచ్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ క్రీడ ప్రాధికార సంస్థ మైదానంలో జరుగుతున్న 13వ సీనియర్ ఇండియా సీనియర్ మహిళ హాకీ చాంపియన్షిప్ విజయవంతంగా సాగుతుంది. శనివారం ఉదయం మహారాష్ట్ర - హర్యానా జట్ల మధ్య జరిగిన మొదటి సెమీస్ రసవత్తరంగా సాగింది. కోర్టులో రెండు జట్లు పూర్తి పోరాట పటిమను ప్రదర్శించాయి. మ్యాచ్ మొదలైన 20 నిమిషాల్లో హర్యానా జట్టు గోల్ వేసి, ఆట అర్థ భాగం పూర్తయ్యేసరికి హర్యానా లీడ్ సాధించింది. అయితే అర్థ భాగం ప్రారంభమైన కొద్దిసేపటికే మహారాష్ట్ర గోల్ వేసి స్కోరును 1-1 సమం చేసింది. మహారాష్ట్ర జట్టుపై హర్యానా జట్టు పూర్తి పోరాట పటిమ ప్రదర్శించి రెండు పెనాల్టీ కార్నర్ సాధించగా, గోల్ వేయడంలో హర్యానా టీం తడబడింది. రెండు జట్లు చివరి నిమిషం వరకు హోరా హోరీ తల పడ్డాయి. మ్యాచ్ పూర్తయ్యేసరికి గోల్స్ సమానంగా ఉండడంతో, మరో 15 నిమిషాలు ఆటను పొడిగించగా ఫలితం లేకపోవడంతో, అంపైర్ నిర్ణయంతో రెండు జట్లకు సూట్ అవుట్ పెనాల్టీ కార్నర్కు, పెనాల్టీ కార్నర్ చేరుకున్నారు. అయితే ఇక్కడ మహారాష్ట్ర జట్టు గోల్ కీపర్ ప్రతిభను మెచ్చుకోవాలి. కోర్టులో మహారాష్ట్రకు చెమటలు పట్టించిన హర్యానా జట్టు గోల్స్ను షూట్ అవుట్లను అడ్డుకొని, మహారాష్ట్రకు తిరుగలేని విజయాన్ని అందించింది. షూట్అవుట్ పెనాల్టీలో మహారాష్ట్ర2 గోల్స్ వేయగా, హర్యానా జట్టు ఒక గోల్ వేసి ఓటమిని పాలైంది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ మహారాష్ట్ర టీం ప్లేయర్ భావన కాదే అందుకుంది. ఫైనల్కు మొదటి జట్టు మహారాష్ట్ర నిలిచింది.

రెండో మ్యాచ్లో మధ్యప్రదేశ్ విజయం

శనివారం సాయంత్రం మధ్యప్రదేశ్- జార్ఖండ్ మధ్య జరిగిన రెండో మ్యాచ్లో మొదటి మ్యాచ్ అర్థ భాగం ఎర్రజట్లకు ఒక గోల్ కూడా వెయ్యలేదు. రెండవ అర్థ భాగంలో చివరి ఐదు నిమిషాల్లో మధ్యప్రదేశ్ టీం రెండు గోల్స్ ఒకదాని వెంట మరొకటి వేస్తూ2-0 తేడాతో జార్ఖండ్ .జట్టు పై విజయం సాధించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును మధ్యప్రదేశ్కు చెందిన కరిష్మా యాదవ్ అందుకుంది. ఆదివారం మధ్యాహ్నం 3:45కు ఫైనల్ మ్యాచ్ మహారాష్ట్ర- మధ్యప్రదేశ్ జట్ల మధ్య జరగనుంది.

తిరుపతి ఆలయం వద్ద మహా అన్నదానం

ప్రజాశక్తి - పెద్దాపురం

తిరుపతి శంగార వల్లభ స్వామి ఆలయం వద్ద శనివారం మహా అన్నదానం నిర్వహించినట్లు ఆలయ ఇఒ పులి నారాయణ మూర్తి తెలిపారు. శనివారం ఒక రోజు వివిధ టిక్కెట్ల ద్వారా రూ 2,18,100, అన్నదానం విరాళాల ద్వారా రూ 53,744 ఆదాయం సమకూరిందన్నారు. యాత్రికులకు మధ్యాహ్నం మహా అన్నదానం నిర్వహించామన్నారు. యాత్రికులకు ఆలయ అర్చకులు,ప్రజా ప్రతినిధులు కుంచే బుచ్చిరాజు,కర్రి జగదీష్,ఆలయ సిబ్బంది కష్ణ, మోహన్రావు, సత్యనారాయణ సేవలందించారన్నారు.

ఐఐఎఫ్టి విద్యార్థుల సేవతో పార్క్ పరిశుభ్రం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ నగరపాలక సంస్థ ఇన్చార్జ్ కమిషనర్ సిహెచ్ నాగ నరసింహా రావు, ఆరోగ్యాధికారి డాక్టర్ పథ్వీ చరణ్, శానిటరీ ఇన్స్పెక్టర్ సత్తెప్ప నాయుడు ఇతర అధికారులు, సిబ్బందితో కలిసి ఐఐఎఫ్టి విద్యార్థులు వివేకానంద పార్కు పార్కు ఆవరణ లోని చెత్త చెదరాన్ని తొలగించి, పార్కును శుభ్రం చేశారు. పార్కు పరిశుభ్రత కోసం ముందుకు వచ్చిన సుమారు 25 ఐఐఎఫ్టి విద్యార్థులను నాగనరసింహారావు అభినందించారు.

యానాం వార్తలు

వెంకన్న ఆభరణాలు ఏమైనట్టు..?

ప్రజాశక్తి - యానాం

యానాంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన తూర్పు చాళుక్య రాజుల సమయంలో నిర్మించిన 600ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం కూల్చివేసి నాలుగేళ్లు పూర్తయింది. అప్పటినుండి బాలాలయంలోనే పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం స్వామి కల్యాణ మహోత్సవాలు జరుగుతున్న సందర్భంగా స్వామికి బంగారం, వెండి ఆభరణాలు అలంకరించకపోవడంతో అధికారులను ఆరా తీయడానికి ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్తో కలిసి నిర్వాహకులు, పట్టణ ప్రజలు స్థానిక పరిపాలన అధికారి కార్యాలయంలో ఆర్ఏఓ మునిస్వామి, డీటీ సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ ఖండవల్లి రామకష్ణలతో శనివారం చర్చించారు. స్వామివారికి బంగారు ఆభరణాలు బహుకరించిన వారి వద్ద సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారాన్ని సేకరించారని సరైన సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఎమ్మెల్యే అశోక్ హెచ్చరించారు. కోర్టు ఆదేశాలతో పాత దేవస్థానం కమిటీ రద్దయిందని వారి నుండి అధికారులు స్వామివారి బంగారం,వెండి ఆభరణాలు ఎందుకు తీసుకోలేదని అయన ప్రశ్నించారు. కనీసం ఉత్సవాల సమయంలో కూడా స్వామికి ఆభరణాలు అలంకరించకపోవడం అనేది భక్తుల మనోభావాలు దెబ్బతీసినట్టేనని ఆయన ఆరోపించారు. వచ్చే సోమవారం లోపు స్వామి ఆభరణములు అలంకరించాలన్నారు. స్వామివారి ఆభరణాలు, ఇతర ఆస్తులు భక్తుల కోరిక మేరకు బహిర్గతం చేయాలని, వాటిని గోప్యంగా ఉంచడం సరికాదన్నారు. దీనిపై గవర్నర్కు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. కార్యక్ర మంలో గిడ్డి బలరాం, నక్కల సుబ్బన్న, పులవర్తి శ్రీను, మంగ సత్యనారాయణ, చింతా వెంకట్లు, పండు సిద్ధార్థ కుమార్,రామ్మోహన్ రావు, భక్తులు,పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

అశ్వవాహనంపై వెంకన్న ఊరేగింపు

యానాంలో వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవాలలో భాగంగా ఐదో రోజు శనివారం రాత్రి అశ్వ వాహనంపై స్వామికి ఊరేగింపు జరిపారు. వాహన దారులు నల్లం వెంకటరామయ్య కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎంఎల్ఎ అశోక్ చేతుల మీదుగా అశ్వ వాహనాన్ని ప్రారంభించారు. ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన సంస్కృతి,వివిధ వేషధారణల కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నల్లం సురేష్, నల్ల రాము,చెక్కల అరుణ్ కుమార్, పులవర్తి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల రక్షణకు చట్టం చేయాలి
ఐలు మహాసభలో వక్తలు డిమాండ్

ప్రజాశక్తి - పిఠాపురం

ఆలిండియా లాయర్స్ యూనియన్ పిఠాపురం పట్టణ ప్రథమ మహాసభ పిఠాపురం 12వ ఆదనపు జిల్లా కోర్టు కాంప్లెక్స్ వద్ద పిఠాపురం బార్ అసోసియేషన్ భవనంలో శనివారం జరిగింది. మహాసభకు ముఖ్య అతిథులుగా ఐలు రాష్ట్ర కార్యదర్శి నూకల వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు మేడపాటి ధర్మారెడ్డి విచ్చేసి మాట్లాడారు. న్యాయవాదుల మీద ఇటీవల కాలంలో దాడులు పెరిగిపోయాయని దీనిపై ప్రభుత్వం న్యాయవాదుల రక్షణకు చట్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం పిఠాపురం పట్టణ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.గౌరవ అధ్యక్షులుగా ఎం రాజారావు, కెఎస్ఆర్ భాస్కర్, అధ్యక్షులుగా ఆర్వి.రమణారావు, ప్రధాన కార్యదర్శిగా గుదిమెళ్ళ శ్రీ భాస్కరాచార్యులు, ఉపాధ్యక్షులుగా ప్రేమ సునందరావు, జిపివి సత్యనారాయణ, కార్యదర్శులుగా కొంగు నూకరాజు, ఎస్కెఎ. షా, ట్రెజరర్ సిహెచ్ మనో, సభ్యులుగా గుబ్బల సురేష్ బాబు,రావుల రమేష్, కృష్ణవేణి, రేగన్ రాజు, శాస్త్రి, గౌతు రాజా, పి.రాజు, వైవిఎన్ మూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మహాసభలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

బాలుర హాస్టల్ కన్నా సబ్ జైలు మిన్న
హాస్టల్ నిర్వహణపై సివిల్ జడ్జి ఆగ్రహం

ప్రజాశక్తి-రామచంద్రపురం

పట్టణంలో గల బాలుర హాస్టల్ కన్నా సబ్ జైల్లో ఖైదీలకు సౌకర్యాలే బాగున్నాయని రామచంద్ర పురం సీనియర్ సివిల్ జడ్జి కె.మాధవీ దేవి అన్నారు. పట్టణంలోని ప్రధాన రోడ్డులో సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహాన్ని శనివారం ఆమె పరిశీలించారు. ఇక్కడ అపరిశుభ్రత, పారిశుధ్య తదితర సౌకర్యాలను పరిశీలించిన ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఇక్కడ పని తీరు సక్రమంగా లేదని ఆమె గుర్తించారు. అపరిశుభ్రతపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిర్వహణ బాలేదని అన్నారు. జడ్జి వెంట న్యాయవాది దొమ్మలపాటి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

బాలుర హాస్టల్ పరిశీలిస్తున్న జడ్జి మాధవీదేవి

మండపేటలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

ప్రజాశక్తి-మండపేట

మండపేట పట్టణ పరిధిలో చేపట్టిన స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ను శానిటేషన్ ఇన్స్పెక్టర్ పి. లావణ్య శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మునిసిపల్ ఛైర్పర్సన్ పతివాడ నూకదుర్గారాణి, మునిసిపల్ కమిషనర్ త్రిపర్ణ రామ్కుమార్ ఆదేశాల మేరకు ఈగల నివారణకు ఈ స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించామన్నారు. దీనిలో భాగంగా పట్టణంలోని వార్డులో టెంప్రైడ్ ఈగల మందును పారిశుధ్య కార్మికుల చేత స్ప్రెయింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్, ఎన్విరాన్మెంట్ సెక్రెటరీలు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందికి డ్రెస్ కోడ్ తప్పనిసరి

ప్రజాశక్తి - సామర్లకోట

సచివాలయ సిబ్బంది అందరూ ప్రభుత్వం సరఫరా చేసిన యూనిఫామ్ దుస్తులు విధిగా ధరించాల్సిందేనని కాకినాడ డిఎల్డిఒ పాటంశెట్టి నారాయణ మూర్తి ఆదేశించారు. శనివారం స్థానిక నీలమ్మా చెరువు వద్ద గల సచివాలయ పనితీరును ఆయన ఆకస్మికంగా తనికీలు నిర్వహించారు. ఆ సమయంలో సచివాలయంలో ఉన్న సిబ్బంది డ్రెస్ కోడ్ పాటించకపోవడంపై సిబ్బందిని ఆరా తీశారు. ఇక నుంచి అందరూ డ్రెస్ కోడ్లో విధులకు హాజరుకావాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు.కమిషనర్ నాయీమ్ అహ్మద్, మెప్మా సీఎంఎం సుజాత, సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

In The Court Of The IIIrd Additional Junior Civil Judge :: Kakinada
O.S.No. 449/2020

Between:
Canara Bank (Previously Syndicate Bank) Rep. by its Senior Branch Manager, And GPA Holder Polisetty Venkatachalam, Vakalapudi Branch, Kakinada. ...*Plaintiff*

AND

1) Koppisetti Jhansi Lakshmi
2) Koppisetti Satish Kumar ...*Defendants*

TO:
D-1: Koppisetti Jhansi Lakshmi, W/o. Narasa Rama Setti, Business, R/o. D.No. 4-10-34, Vivek Nagar, Valasa pakala, Kakinada Rural Mandal.
D-2: Koppisetti Satish Kumar, S/o. Narasa Rama Setti, Business, R/o. D.No. 4-10-34, Vivek Nagar, Valasapakala, Kakinada Rural Mandal.

పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.03-03-2023వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై దావా మీకు పరోక్షమున తీర్మానించబడును.

VEGULLA VENKATA RAMANAMURTHY
Advocate, Kakinada.
Cell: 98660 33899

In the Court of the 3rd Addl. Junior Civil Judge, Kakinada
I.A. 487/2022 in O.S. No. 712/2022

Between:
Mummidi Srinivasa Rao and another ...*Plaintiffs*

AND

Gunda Sriramachandra Murthy @ Ramu and others ...*Defendants*

Respondent/Defendant-2:
Birada Suryanarayana, S/o. Not known, aged 40 yrs, Business, D. No. 1-2-45/3, Ramasai Street, Kondayyapalem, Kakinada.

Please take notice that the above matter posted to **06-3-2023 at 10.30 A.M.** for your appearance before the Hon'ble Court. If you failed to appear in person/ through advocate on that day, the matter will be decide exparte.

(By order of the Hon'ble Court)

A.V.CH.S.S.MURTHY
Smt. A.Satyavathi
A.Sidhvi Ramana Kashyap
Advocates, D.No.67-3-13/A, Ashok Nagar, Kakinada
Cell: 9848338335

In The Court Of The Deputy Registrar Of Chits / Arbitrator : Kakinada
Present: Smt. P.RamaLakshmi Patnaik
(Application for reference of a dispute to arbitrator)
A.A.C.F.No. 6/2022

Between:
M/s. Port City Chits (Pvt) Limited, rep by its Foreman /Director, Kakinada ...*Disputant*

AND

Balasadi Rama Devi & Others ...*Opponents*

Opponent No-2:
Penumaka Ramesh, S/o. Raju, Age 40 years, P.C.No. 3707, Police Station, Gollapalem, E.G.Dist.
Opponent No-5:
Balasadi Trinath, S/o. Ranga Rao, Age 46 years, D.No. 16-24-33/A, Municipal Employees Colony, Dairy Form Centre, Kakinada.

డిస్పూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ మొత్తము **రూ.5,11,513/-** రాబట్టు కొనుటకు గాను మీపై దాఖలు చేసిన డిస్పూట్లో 2వ మరియు 5వ అపోనెంట్స్ అయిన మీరు **ది. 21-03-2023వ తేదీన ఉదయం గం॥11:00 ని॥లకు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరై ఎటువంటి ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియపర్చుకోవలెను.** లేని ఎడల పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

By Order Of Deputy Registrar Of Chits /Arbitrator, Kakinada

In the Court of the 3rd Addl. Junior Civil Judge, Kakinada
O.S. No. 712/2022

Between:
Mummidi Srinivasa Rao and another ...*Plaintiffs*

AND

Gunda Sriramachandra Murthy @ Ramu and others ...*Defendants*

Defendant-2:
Birada Suryanarayana, S/o. Not known, aged 40 yrs, Business, D. No. 1-2-45/3, Ramasai Street, Kondayyapalem, Kakinada.

Please take notice that the above matter posted to **06-3-2023 at 10.30 A.M.** for your appearance before the Hon'ble Court. If you failed to appear in person/ through advocate on that day, the matter will be decide exparte.

(By order of the Hon'ble Court)

A.V.CH.S.S.MURTHY
Smt. A.Satyavathi
A.Sidhvi Ramana Kashyap
Advocates, D.No.67-3-13/A, Ashok Nagar, Kakinada
Cell: 9848338335

In The Court Of The 4th Additional District Judge :: Kakinada
O.S.No.72/2015

Between:
Chappidi Swaminadha Rao ...*Plaintiff*

AND

Medapati Mani Kumari and 3 Others ...*Defendant*

To: D-2:
Medapati Sai Kiran Reddy, S/o. Late Ramesh Reddy, Flat No.207, Jagan Heights, Santhinagar, Kakinada.

పై నెంబరు దావాలో 2వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.27-02-2023వ తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపు కొనవలెను.** లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

కె.వి.ఎస్.వి.లక్ష్మాజీరావు
అడ్వకేట్, కాకినాడ.
సెల్: 98662 11196

మహారాజశ్రీ 2వ అడిషినల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A.No. 780/2022, O.S.No. 8/2017

Between:
1) Sunkara Radha Kumari (Died)
2) Sunkara Mohan Rao
3) Yangula Leelabai
4) Sunkara Meenakshi
5) Sunkara Hemalatha
6) Sunkara Savithri ...*Petitioners*

AND

1) Manavala Veera Kumar alias M.V.Kumar (Died)
R-2) M.Vimala, W/o. M.V.Kumar, Hindu, Aged 55 Years, R/o. D.No. 46-19-2, Beside Head Post Office, Danavaipeta, Rajahmundry (Proposed party to be added as 2nd Defendant in the Main Suit) ...*2nd Respondent*

పై నెంబరు పిటీషనులో 2వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు /నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పు వేయుచున్నారు. కావున **ది.28-02-2023 సం॥రం తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని హాజరు అయ్యి సదరు పై పిటీషనులో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను.** లేని ఎడల సదరు పిటీషను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
బి.యస్.శ్రీనివాస్
బి.శృతి
అడ్వకేట్, రాజమండ్రి.

ప్రకటన

నా క్లయింటు అయిన తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం రూరల్, హుకుంపేట, రాయల్ టౌన్, ప్లాట్ నెం. ఎ-207 కాపురస్తులు **బొండాడ చిన్న వీరాస్వామి గారి కుమారుడు బొండాడ వెంకట గంగాధర రాము గారు** ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి తూ॥గో॥జిల్లా, రాజమహేంద్రవరం, కొత్తపేట, డో.నెం. 42-6-45 కాపురస్తులు **రాపర్తి గౌరీ శంకరరావు గారి కుమారుడు రాపర్తి జయకుమార్** గారి పేరున గల **దస్తావేజు నెం. 11633/2016, Dt. 31-10-2016, SRO, రాజానగరం** సర్వే నెం. 39/2బి ఆస్తి వారి స్థిరాస్తిని వారి సంపూర్ణ హక్కు భుక్తములు కలిగి ఆస్తి అని తెలిపియున్నారు. అందువలన మా క్లయింటు క్రయ అగ్రిమెంటు వ్రాయించుకొనియున్నారు.

కావున ఈక్రింది తెలిపిన ఆస్తితో ఎవరికైనా అభ్యంతరములు ఉన్నచో మరియు ఈక్రింది తెలిపిన ఆస్తులపై తనఖాలు గాని, కోర్టు కేసులు గాని వారసత్వపు హక్కులు గాని, బ్యాంకు లోనులు గాని మరియు ఏవిధమైన అభ్యంతరములు ఉన్న యెడల 15 రోజులలో వారి అభ్యంతరములను వ్రాతపూర్వకంగా తగిన ఆధారముల కాపీలతో ఈక్రింది అడ్రస్కి తెలియజేయవలెను. గడువు తేది తదుపరి వచ్చు అభ్యంతరములు నా క్లయింటును మరియు ఆస్తిని బంధం చేయవని, గడువు తేదీలోపు ఏవిధమైన అభ్యంతరములు రానియెడల నా క్లయింటు పైన తెలిపిన ఆస్తిని నిర్వివాద నిష్పేచీ ఆస్తి అని నా క్లయింటు కొనుగోలు చేయుదురని తెలియజేయడమైనది.

షెడ్యూలు: తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం సబ్-రిజిస్ట్రారు వారి ఆఫీసు పరిధిలో చేరిన రాజానగరం మండలం, నామవరం గ్రామపంచాయితీకి చెందిన నామవరం గ్రామం తాలూకు జిరాయితీ మెరక R.S. No. 39/2 రు పూరా య. 2-04 సెంట్లు భూమి దర్మిలా సబ్-డివిజన్ కాబడిన R.S. No. 39/2B రు పూరా య. 1-24 సెంట్లు భూమిన్నీ యింద్ల ప్లాట్లుగ విభజించిన ప్లాను దాఖలా ప్లాట్లులో ప్లాటు నెం. 13 రు, చ॥గ॥ 244-44 లు గల ఖాళీ నివేశ స్థలం యిందుకు హద్దులు, కొలతలు వివరం.

తూర్పు: అ. 40-0లు ప్లాను దాఖలా అ. 20-0 లు వెడల్పు గల రోడ్డు. **దక్షిణం:** అ. 55-0లు ప్లాను దాఖలా ప్లాటు నెం. 14రు స్థలం. **పడమర:** అ. 40-0లు యితరుల తాలూకు భూమి. **ఉత్తరం:** అ. 55-0లు ప్లాను దాఖలా ప్లాటు నెం. 12రు స్థలం. ఈ హద్దుల మధ్య చ॥గ॥ 244-44 లుకు చ॥మీ॥ 204-37 లు ఖాళీ నివేశ స్థలం, అందలి జలతరుపాషాణాది నిధి నిక్షేపములు, అన్ని యాజిమెంటు హక్కులతో సహా.

ఐ.వి.కె.భాస్కరరావు, అడ్వకేటు
రాజమండ్రి ఇన్నీసుపేట, రాజమండ్రి
25-2-2023 సెల్: 6305927400

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మండలంలోని మర్రివీడు శివారు ఆనందపురానికి చెందిన యాభై కుటుంబాల వారు టిడిపిలో చేరారు. ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ వరుపుల రాజా వారిని పచ్చ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జ్యోతులు పెదబాబు మూది నారాయణస్వామి, సూతి అప్పలరాజు, ఓలుపల్లి శ్రీకాంత్ కొప్పుశెట్టి సూరిబాబు, మండపాక అలక్ రాజు, వై బోగుల సుబ్బారావు, జగటాపు సూరిబాబు, పలివెల శ్రీనివాస్, చల్ల రాజారావు ఉన్నారు.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

కాకినాడ జిల్లా, గండేపల్లి మండలం, మురారి గ్రామ కాపురస్తులైన వుండవల్లి బుల్లిరాజు అను వారికి చెందిన దస్తావేజులు మురారి నుండి గండేపల్లి మోటారు సైకిల్ పై వెళ్తుం డగా మార్గం మధ్యలో పడిపోయినవి. నా యొక్క దస్తావేజులు నెం.2729/1989, సర్వే నెం.814/3 మరియు 814/3ఎ, పూరా యకరం 1-37 సెంట్లు, 68.1/2 (0.277 హెక్టార్లు) భూమికి గల దస్తావేజులు పోయినవి. పై దస్తావేజులు దొరికిన వారు ఈ క్రింది అడ్రసుకు తెలియజేయవలెను.

వుండవల్లి బుల్లిరాజు
మురారి గ్రామం,
గండేపల్లి మండలం, కాకినాడ జిల్లా.
సెల్: 99498 83693

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

కాకినాడ జిల్లా, గండేపల్లి మండలం, మురారి గ్రామ కాపురస్తులైన వుండవల్లి విష్ణు అను వారికి చెందిన దస్తావేజులు మురారి నుండి గండేపల్లి మోటారు సైకిల్ పై వెళ్తుం డగా మార్గం మధ్యలో పడిపోయినవి. నా యొక్క దస్తావేజులు నెం.2730/1989, సర్వే నెం.814/3 మరియు 814/3ఎ, పూరా యకరం 1-37 సెంట్లు, 68.1/2 భూమికి గల దస్తావేజులు పోయినవి. పై దస్తావేజులు దొరికిన వారు ఈ క్రింది అడ్రసుకు తెలియజేయవలెను.

వుండవల్లి విష్ణు
మురారి గ్రామం,
గండేపల్లి మండలం, కాకినాడ జిల్లా.
సెల్: 90527 06060

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE ANAPARTHI
O.S.No.194/2017

Between:
Bethelu Prardhana Mandiram Rep. by its Servant of God Chintapalli Samuel Manohar ...*Petitioner /Plaintiff*

AND

Tetali Krishna Reddy, S/o. Ammireddy, Aged 58 years, Komaripalem, Biccavole Mandal, East Godavari District ...*Repondent /Defendant*

పై నెంబరు దావాలో వాది బిక్కవోలు మండలం, కొమరిపాలెం గ్రామమండలి సర్వే నెం.372/2 (బ్లాక్ నెం.7, డోర్ నెం.7-11కు తూర్పు వైపున)లో యం0-12ట్లు బేతేలు ప్రార్దనా మందిరం బిల్డింగ్, నివేశన స్థలమునకు యజమాని, హక్కుదారు అయి వున్నారు. వాది యొక్క ఆస్థికి తూర్పు వైపున, దక్షిణం వైపున ఇందలి ప్రతివాదికి ఆస్థి కలదు. వాది యొక్క ఆస్థికి దక్షిణం వైపు య.0-21/2 ట్లు, తూర్పు వైపున య.11/2 ట్లు స్థలము అక్రమముగా ఆక్రమించుకొన్నందున తన ఆస్థిని తనకు తిరిగి ప్రతివాది నుండి ఇప్పించవలసినదిగా కోరుతూ కోర్టులో దావా దాఖలు చేసి ప్రతివాది హాజరు నిమిత్తం కోర్టు ద్వారా ఎన్ని మార్లు సమన్లు పంపినను సమన్లు సర్వీసు నిరోధించినందున కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ప్రతివాది హాజరు కోరుతూ ఈ బహిరంగ ప్రకటన వేయడమైనది. **కావున ది.28-02-2023వ తేదీ ఉదయం 10:30 గంటలకు ప్రతివాది వ్యక్తిగతంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరుకావలెను.** అట్లు కాని యెడల ప్రతివాది పరోక్షమున దావా నిర్ణయింపబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

జి.డి.ప్రసన్నకుమార్, అడ్వకేట్,
పిఠాపురం. సెల్: 93953 89211

మహారాజశ్రీ 7వ అదనపు అడిషనల్ జిల్లా మరియు సెషన్స్ జడ్జి వారి కోర్టు, పెద్దాపురం
G.O.P. No. 34/2019

కొల్లెపెర దేవి ...పిటిషనరు

In the matter of Minor:
1) Kollepera Bullebbai, S/o. Veeraju, Aged 15 Years, Male, Student, D.No. 13-1-38, Balaji Chowck, Main Road, Yeleswaram, Yeleswaram Mandal.
2) Kollepera Gowtham, S/o. Veeraju, Aged 14 Years, Male, Student, D.No. 13-1-38, Balaji Chowck, Main Road, Yeleswaram, Yeleswaram Mandal.

AND

Nill ...రెస్పాండెంటు

పై నెంబరులో పైన తెలిపిన పిటీషనరు కుమారులు అయిన 1) కొల్లెపెర బుల్లెబ్బాయ్ (వయస్సు 15 సం॥రాలు) 2) కొల్లెపెర గౌతం (వయస్సు 14 సం॥రాలు) మైనర్లు అయినందున మైనర్ల పేరు మీద వున్న ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని పిటిషనరు కుమారుల చదువులు, తదితర ఖర్చులు నిమిత్తం అమ్ముటకు పర్మిషన్ యిప్పించవలసినదిగా ఈ ఒరిజినల్ పిటీషనును పై కోర్టులో దాఖలు చేయడమైనది. సదరు విషయముపై ఎవరికైననూ ఎటువంటి అభ్యంతరములు వున్న యెడల **ది.10-3-2023 సం॥రం తేదీన ఉదయం 10:30 ని॥లకు పై కోర్టు వారి యెదుట హాజరు అయ్యి వారి యొక్క ఆక్షేపణలు తెలియపరచుకోవలెను.** లేనియెడల పరోక్షమున తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా శ్రీ కోర్టు వారి ఆర్డరుతో తెలియజేయడమైనది.

షెడ్యూల్

ప్రస్తుతం కాకినాడ జిల్లా, ఏలేశ్వరం మండలం, ప్రతిపాడు సుబరిజిస్ట్రీలో చేరిన ఏలేశ్వరం నగర పంచాయతిలో సర్వే నెంబర్ 347లో 22.61 చతరపు అడుగులలో గల డో.నెం.1-34, 1-35, గల గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్ ఆర్.సి.సి. బిల్డింగ్ సదరు సరిహద్దుల మధ్య సమస్త ఈజుమెంటు హక్కులతో:
తూర్పు: 22 అడుగులు లేదా 6.710 మీటర్స్ డి.నూకరాజు గారి షాప్. ***పడమర:*** 22 అడుగులు లేదా 6.710 మీటర్స్ డి.శ్రీ రామ మూర్తి గారి షాప్. ***దక్షిణం:*** 9 అడుగుల 4 అంగులూ లేదా 2.819 మీటర్స్ ఎం. శ్రీనివాసరావు గారి షాప్. ***ఉత్తరం:*** 9 అడుగుల 14 అంగులూ లేదా 2.819 మీటర్స్ రోడ్.

సదరు సరి హద్దుల మధ్యస్తంగా 22.61 చదరపు అడుగులలో షాపులు సమస్త ఈజుమెంటు హక్కులతో.

తటవర్తి సత్యనారాయణ
వాది తరుపున అడ్వకేట్,
ఓల్డ్ కాలేజి స్ట్రీట్, పెద్దాపురం.
సెల్: 98856 57091